## క్లుప్తంగా

### కరాటేలో అక్కాచెల్లెళ్ల ప్రతిభ



నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని తిమ్మరాయినిపహాడ్ సమీపంలోని చంద్రుతండాకు చెందిన భానోతు సుశీల శ్రీను దంపతుల కూతుర్లు జాన్వి, రీతిక (అక్కచెల్లెలు) కరాటేలో రాణిస్తున్నారు. తమిళనాడులోని అవడిలో ఆదివారం జరిగిన 5వ అలన్ తిలక్ ఈస్ట్ తిరువలూరు డిస్ట్రిక్ట్ కరాటే చాంపియన్‌షిప్–2025 పోటీలో పతకాలు సాధించారు. ప్రస్తుతం జాన్వి 4వ, గీతిక 2వ తరగతి చదువుతూ తమిళనాడులో కరాటేలో రమేశ్ వద్ద శిక్షణ పొందుతున్నారు.

### కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడి రాజీనామా



నర్సంపేట : కాంగ్రెస్ పార్టీ చెన్నారావుపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్య గౌడ్ తన పదవికి రాజీనామా చేశాడు. ఈ మేరకు ఆయన విలేకరులతో ఆదివారం మాట్లాడారు. పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించడం బాధాకరమని తెలిపారు. మండలంలో పార్టీ బలహీనంగా ఉన్నప్పుడు అధికారంలో లేకపోయినా గోపాల్‌నాయక్ ఉత్సాహంగా పని చేశాడని తెలిపారు. గోపాల్‌నాయక్ తొలగింపును నిరసిస్తూ తాను రాజీనామా చేస్తున్నట్టు తెలిపాడు.

### ఐహెచ్ఆర్ఏ ప్రధాన కార్యదర్శిగా సునీత



ఖానాపురం : ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ (ఐహెచ్ఆర్ఏ) ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన వేములపల్లి సునీత నియమితులయ్యారు. ఈ మేరకు ఆమె రాష్ట్ర జాయింట్ సెక్రటరీ భాస్కర్ ఆదివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడారు. మానవ హక్కుల పరిరక్షణకు పాటుపడతానని, అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

### పూర్వవిద్యార్థుల సమ్మేళనం



నెక్కొండ : మండల కేంద్రంలోని కరుణశ్రీ హైస్కూల్‌లో 2007–08 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. సుమారు 20 ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకుని నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాడు తమకు విద్యాబోధన అందించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మల్లేశం, ప్రసాద్, శ్రీనివాస్, యాకూబ్, పూర్వ విద్యార్థులు కృష్ణారెడ్డి, శ్రీహరి, నాగరాజు, రమేశ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

### నివాళి



నర్సంపేట : బీఆర్ఎస్ పార్టీ స్థానిక 24వ వార్డు కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల రవి తండ్రి రాములు శనివారం మృతి చెందగా ఆయన మృతదేహానికి రైతు సమన్వయ సమితి (ఆర్ఎస్ఎస్) రాష్ట్ర మాజీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటనారాయణ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు.

### గుడుంబా విక్రేతలపై కేసు

గీసుకొండ : మండలంలోని నందనాయక్‌తండాకు చెందిన అజ్మీరా వెంకటేశ్, కమలమ్మ, అనూష గుడుంబా విక్రయిస్తుండగా వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ మహేందర్ తెలిపారు. నిందితుల నుంచి 30 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్టు ఆయన వివరించారు.

### పేకాటరాయుళ్ల అరెస్ట్

దామెర : పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసిన ఘటన పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై కొంక అశోక్ తెలిపిన కథనం ప్రకారం మండలంలోని ఊరుగొండ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేశారు. పేకాడుతున్న ఐదుగురిని అరెస్ట్ చేసి వారి రూ.23,200 నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు పారిపోగా ఏడుగురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

# తరగతి గదుల నిర్మాణంలో నిర్లక్ష్యం

● 13 ఏళ్లు గడిచినా అసంపూర్తిగానే..

నర్సంపేట రూరల్ : మండలంలోని రాజుపేట జెడ్పీ సెకండరీ స్కూల్‌లో అదనపు తరగతి గదుల నిర్మాణంలో నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. నిర్మాణ పనులు మొదలుపెట్టి 13 ఏళ్ల గడచినా అసంపూర్తిగానే ఉండడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిర్మాణం పూర్తి కాక ముందే శిథిలమవుతున్న దుస్థితి నెలకొంది. సత్వరమే తరగతి గదుల నిర్మాణం చేపట్టేలా ప్రభుత్వం, అధికారులు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనం

మండలంలోని రాజుపేట ఏజెన్సీ పరిధిలోనిది. ఈ క్రమంలో గ్రామంలో పీసా చట్టం అమలులో ఉంటుంది. గ్రామానికి ఎక్కువ శాతం ఐటీడీఏ నిధులు మంజూరు కావడం పరిపాటి. రాజుపేట జీపీ పరిధిలో రాజుపేట, గార్లగడ్డతండా, జంగాలపల్లి తండా, మంజ్యానాయక్‌తండా, అడ్డబాట తండా, ముత్యాలమ్మతండా, చింతగడ్డతండా ఉండగా వీటి పరిధిలో గార్లగడ్డతండా, ముత్యాలమ్మతండా, చింతగడ్డతండా, రాజుపేట గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో 13 ఏళ్ల కిందట అదనపు తరగతి గదులను ఐటీడీఏ మంజూరు చేసింది. ఐదు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో కాంట్రాక్టర్ పిల్లర్లు వేసి స్లాబ్ పోసి వదిలేశారు. నాటి నుంచి భవనం అలానే ఉంటోంది. క్రమంగా విద్యార్థుల సంఖ్య తగ్గుతుండడంతో ప్రస్తుతం సుమారు 50 మంది ఉన్నారు. పనులు పూర్తిగా కాకుండానే భవనం శిథిలావస్థకు చేరుతోంది.

**గిరిజన సంక్షేమ హాస్టల్ ఏర్పాటు చేస్తే మేలు**

రాజుపేట జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణం స్లాబ్ లెవల్‌లో నిలిచిపోగా నాటి నుంచి భవనం ఖాళీగా ఖాళీగా ఉంటోంది. ప్రభుత్వం, ఐటీడీఏ అధికారులు స్పందించి గదుల నిర్మాణం పూర్తి చేయించడంతోపాటు సదరు భవనంలో గిరిజన సంక్షేమ వసతి గృహం ఏర్పాటు చేస్తే స్థానిక గిరిజన విద్యార్థులకు మేలని గ్రామస్తులు వ్యాఖ్యానిస్తున్నారు.

**అధికారులకు విన్నవించాం**

స్కూల్ అదనపు గదుల నిర్మాణ సమస్యపై గతంలోనే ఐటీడీఏ అధికారులకు విన్నవించాం. 2012లో ఐటీడీఏ నిధులు మంజూరు చేయగా తొలి విడతలో స్లాబ్ లెవల్ నిర్మాణం వరకే నిధులు మంజూరయ్యాయి. దీంతో కాంట్రాక్టర్ స్లాబ్ లెవల్ వరకు నిర్మించి వదిలేశారు. 13 ఏళ్లుగా భవనం అలాగే ఉంది, ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి గదులు నిర్మించి గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేస్తే విద్యార్థులకు మరింత మెరుగైన సేవలు అందుతాయి.

– బానోత్ దస్రు, మాజీ సర్పంచ్

# ‘స్థానిక’ ఎన్నికల్లో సత్తాచాటాలి

● బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్

రాయపర్తి : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి కోరారు. మండలంలోని వెంకటేశ్వరపల్లి, బాలునాయక్‌తండా ఎంపీటీసీ పరిధికి చెందిన పార్టీ కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల కోఆర్డినేటర్ మందాటి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలు అమలు చేయడంలో ప్రణాళికాయుతంగా ముందుకు సాగుతోందని చెప్పారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, తదితర అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు గతంలోనూ అందాయని వివరించారు. పార్టీ అభ్యర్థుల గెలుపు దిశగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్నికల మండల కోఆర్డినేటర్లు పెద్దగాని సోమన్న గౌడ్, సురేందర్‌రెడ్డి, నయీమ్, ఓరుగంటి వెంకన్న, రవీందర్, రాజు తదతరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

# క్రీడలతో శారీరక, మానసిక వికాసం



మాట్లాడుతున్న కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ శ్రీనివాస్

● జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ శ్రీనివాస్

నర్సంపేట : క్రీడలతో శారీరక, మానసిక వికాసానికి బాటలు పడతాయని జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలోని మినీ స్టేడియంలో స్టేడియం ఇన్‌చార్జ్, కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ఆధ్వర్యంలో స్టేడియం కబడ్డీ క్రీడాకారులు, శివానీ పబ్లిక్ స్కూల్ క్రీడాకారుల మధ్య ఆదివారం నిర్వహించిన ఫ్రెండ్లీ మ్యాచ్‌ను శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. స్టేడియంలో రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో కబడ్డీ, రెజ్లింగ్‌ల్లో శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు రెజ్లింగ్‌లో శిక్షణ తీసుకుని రాణించాలని ఆకాంక్షించారు. స్టేడియం ఇన్‌చార్జ్, కబడ్డీ కోచ్ రవికుమార్ మాట్లాడుతూ జిల్లాల్లో కబడ్డీ, ఇతర క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో క్రీడాపోటీలను అనుమతిస్తున్నట్టు తెలిపారు. స్టేడియం నర్సంపేట జట్టు, శివాని పబ్లిక్ స్కూల్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో శివాని పబ్లిక్ స్కూల్ జట్టు 27–35 స్కోరుతో స్టేడియం కబడ్డీ జట్టుపై విజయం సాధించింది. కార్యక్రమంలో నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, స్థానిక సిటిజన్ క్లబ్ మెంబర్ కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి ఆడెపు సదానందం, వాకర్స్ అసోసియేషన్ కోశాధికారి సంకినేని కృష్ణ, సభ్యులు గటిక రవి, రాసాక చంద్రమౌళి, ఆడిటర్ దొడ్డ రమేశ్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఉరుసుల శేఖర్ యాదవ్, మురళి, రెజ్లింగ్ కోచ్ సిరిపురపు మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

### విరాళం

గీసుకొండ : మండలంలోని మనుగొండ కాష్టాల గడ్డ వెళ్లే దారిలో వంతెన నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, సామాజిక సేవకుడు అల్లం బాల కిశోర్‌రెడ్డి రూ.2.50 లక్షలు విరాళంగా గ్రామస్తులకు అందజేశారు. బాలకిశోర్‌రెడ్డి పంపిన నగదును కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం మర్రిరెడ్డి, బగ్గె రవి, తోట కమలాకర్ గ్రామస్తులకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు చాపర్తి సాంబయ్య, పేర్ల అగయ్య, చాపర్తి మొగిలి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### ‘ప్రాణహాని ఉంది..’



సంగెం : భూవివాద నేపథ్యంలో తమకు రవీందర్‌రెడ్డి అనే వ్యక్తి నుంచి ప్రాణహాని ఉందని మండలంలోని కాట్రపల్లికి చెందిన గాయపు వీరారెడ్డి తెలిపారు. అతడు భార్య, కుమారులతో కలిసి ఆదివారం మీడియా ఎదుట గోడు వెళ్లబోసుకున్నారు. తల్లిదండ్రుల నుంచి తనకు వచ్చిన భూమిలో సాగు చేయకుండా తనకు సమీప బంధువైన రవీందర్‌రెడ్డి అడ్డుపడుతున్నాడని ఆరోపించారు. తమను చంపుతానంటూ అధికార పార్టీ నాయకుడి అండతో బెదిరింపులకు పాల్పడుతున్నాడని చెప్పారు. గతంలో పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఉన్నతాధికారులు తన కుటుంబాన్ని కాపాడాలని కోరాడు.

# బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే ధ్యేయం

● మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి

రాయపర్తి : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి కోరారు. మండలంలోని ఉమ్మడి సన్నూరు, బురహాన్‌పల్లి గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలకు ఆయన హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పేదలు సంక్షేమ పథకాలు అందక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై అన్ని వర్గాలను చైతన్యవంతం చేస్తూ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు. సమావేశాల్లో మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, గొల్లపల్లి రమేశ్, ముంజాల రవీందర్, ఇంగిలి నరేశ్, దొమ్మటి అంజయ్య, గుంటిపల్లి కిషన్, కర్నూరి బాపురెడ్డి, గోనె శ్రీనివాస్, దొమ్మటి కుమార్, మద్దెబోయిన కుమార్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అనిమిరెడ్డి

### పరామర్శ



వర్ధన్నపేట : పట్టణానికి చెందిన నాయిని రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా స్థానిక ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనిమిరెడ్డి కృష్ణారెడ్డి ఆదివారం పరామర్శించారు. తొలుత రాజు చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యంతోపాటు 5 లీటర్ల నూనె క్యాన్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అందించాలి

● బీజేపీ మండల అధ్యక్షుడు భిక్షపతి

పర్వతగిరి : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం లబ్ధిదారులకు ప్రభుత్వమే ఉచితంగా ఇసుక అందించాలని బీజేపీ మండల అధ్యక్షుడు చీమల భిక్షపతి యాదవ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళారులు ట్రాక్టర్ ఇసుక ట్రిప్పునకు రూ.6 వేలు లబ్ధిదారుల నుంచి వసూలు చేస్తున్నారని చెప్పారు. మట్టికి సైతం పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులు ఇసుక, మట్టి కొనుగోలుకు భారీగా వెచ్చించాల్సి వస్తోందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వమే లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక, మట్టి అందించి అండగా నిలవాలని ఆకాంక్షించారు. సమావేశంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు యాకయ్య, బీసీ సెల్ నాయకులు గోలె సంపత్, కిసాన్ మోర్చా నాయకులు చంద్రయ్య, కూరపాటి వెంకన్న, వీరస్వామి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భిక్షపతి

### ఆర్థికసాయం



దుగ్గొండి : మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గోరంటల రమేశ్ కూతురు లహరి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి రమేశ్‌కు 1998–99 పదో తరగతి స్నేహితులు ఆదివారం రూ.15 వేల సాయం అందజేశారు. తొలుత లహరి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గోరంటల మోహన్‌రావు, జమాల్ పాషా, నల్ల మధూకర్‌రెడ్డి, రాజు, చందు, సుమన్, దామోదర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# యువత లక్ష్యంతో ముందుకుసాగాలి



సాయిశివానిని సన్మానిస్తున్న ఆర్డీఓ నారాయణ, పెరిక సంఘం నాయకులు

ఆత్మకూరు : యువత లక్ష్య సాధన దిశగా ముందుకు వెళ్లాలని సివిల్స్ ఆల్ ఇండియా 11వ ర్యాంకర్ ఇట్టబోయిన సాయిశివాని అన్నారు. మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో ఆమెను పెరిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన అమ్మమ్మ ఊరు నీరుకుళ్లతో తనకు మంచి అనుబంధం ఉందని గుర్తు చేశారు. యువతీ యువకులు బలమైన లక్ష్యాన్ని ఏర్పర్చుకోవాలన్నారు. భయాన్ని వీడితే విజయం వరిస్తుందని అన్నారు. ప్రణాళికాబద్ధంగా కష్టపడితే ఉన్నత విజయాలు వస్తాయన్నారు. తల్లిదండ్రుల స్ఫూర్తితో తాను సివిల్స్ ర్యాంకు సాధించానన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ నారాయణ, పెస్టిసైడ్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు, బాలకృష్ణమూర్తి, ప్రవీణ్, పెరిక సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

### సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

హసన్‌పర్తి: పదవీ విరమణ అనంతరం సమాజ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని మున్నూరు కాపు సంఘం ఎర్రగట్టు గుట్ట ఏరియా అధ్యక్షుడు నంది శ్రీనివాస్ సూచించారు. 36 ఏళ్ల పాటు రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి ఆసిఫాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పదవీ విరమణ పొందిన హసన్‌పర్తికి చెందిన తోట సూర్యనారాయణను ఆదివారం ఘనంగా సన్మానించారు. మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు తోట నాగరాజు, ప్రధాన కార్యదర్శి తోట రాజ్యం, కోశాధికారి బండారు సుమన్, సభ్యులు పాల్గొన్నారు.



సూర్యనారాయణను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



భూమి పూజ చేసి మాట్లాడుతున్న హరీశ్‌రెడ్డి

● మార్కెట్ కమిటీ చైర్మన్ హరీశ్‌రెడ్డి

నెక్కొండ : అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పెద్దకొర్పోలులో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలకు ఆదివారం ఆయన భూమి పూజ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల అమలుకు కట్టుబడి ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పాలన సాగుతోందని చెప్పారు. దశల వారీగా అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేదలు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బక్కి అశోక్, కుసుమ చెన్నకేశవులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్, లావుడ్య తిరుమల్, నాయకులు గై లక్ష్మణ్, కర్ర చెన్నారెడ్డి, సింగం ప్రశాంత్, బానోతు భీమన్న, బొడ్డుపల్లి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల పెంపునకు చట్టబద్ధత కల్పించాలి

● సమితి ప్రధాన కార్యదర్శి కుమారస్వామి

నల్లబెల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి వర్గం ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల పెంపునకు చట్టబద్ధత కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాలులో సామల దేవేంద్ర అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీలో మంత్రి వర్గం ఆమోదించాక గవర్నర్ సహకారంతో ప్రధానమంత్రిని కలుసుకుని కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించి ఆమోదించేలా చొరవ చూపాల్సి ఉంటుందన్నారు. అసెంబ్లీలో ఈ మేరకు ప్రకటించిన మరుసటి రోజే ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించి చేతులు దులుపుకుని నెలలు గడుస్తున్నా బీసీ రిజర్వేషన్ల సాధనకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేయలేదన్నారు. బీసీల హక్కుల సాధనకు గ్రామాల్లో కమిటీలు వేయాలని చెప్పారు. సమావేశంలో సాధన సమితి మండల కన్వీనర్ చీకటి ప్రకాశ్, కోకన్వీనర్లు పాండవుల రాంబాబు, మేడిపల్లి రాజు, గ్రామ కమిటీ కోకన్వీనర్ మధు, నాయకులు కొన్కటి వీరమల్లు, నాగెల్లి శ్రీనివాస్, జక్కుల రవి, నర్సింహస్వామి, బండి సదయ్య, రంజిత్, క్యాతం మొగిలి, ఉడుత ప్రభాకర్, క్యాతం శ్రీనివాస్, సద్దాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కుమారస్వామి

# కాంగ్రెస్ పట్టణ కమిటీ ఎన్నిక



బత్తిని రాజేందర్

నర్సంపేట : కాంగ్రెస్ పట్టణ కమిటీని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బత్తిని రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌లుగా బొబ్బాల రమణారెడ్డి, మాదాసి రవి, వంశీకృష్ణ, ఉపాధ్యక్షులుగా కొర్ర శోభన్‌బాబు, రాంబాబు, సారంగం, కొంపెల్లి విజయేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మురళి, కార్యదర్శులుగా మోటం రవి, వెంకటేశ్వర్లు, చిప్ప నాగ, గిరగాని రమేశ్, పిన్నింటి కిరణ్‌కుమార్‌రెడ్డి, కోశాధికారిగా లోడె రాజు, కార్యవర్గ సభ్యులుగా బూస నర్సింహరాములు, శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, గంధం తిరుమలేశ్, జన్ను మురళి, రాజు, రాజ్‌కుమార్, ఖాసీమ్, కుమారస్వామి, ముత్తు రాథోడ్, సిరంశెట్టి రాజు, కరుణాకర్, ప్రచార కార్యదర్శులుగా సంపత్, మనోహర్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా విక్రమ్‌సాయి ఎన్నికయ్యారు.

**మండల కమిటీ..**



బక్కి అశోక్

నెక్కొండ : కాంగ్రెస్ పార్టీ మండల కమిటీని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చంద్రుగొండకు చెందిన బక్కి అశోక్, ప్రధాన కార్యదర్శిగా నెక్కొండకు చెందిన కుసుమ చెన్నకేశవులు, కోశాధికారిగా కేవీ.సుబ్బారెడి, వర్కింగ్ ప్రెసిండెంట్‌లుగా లావుడ్యా తిరుమల్ చౌహాన్, ఆవుల శ్రీనివాస్, మాదాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గరికపాటి హన్మంతరావు, పాలిశెట్టి భానుప్రకాశ్, ఆకుల ఉప్పలయ్య, కార్యదర్శులుగా ఉప్పల లక్ష్మణ్, అనుముల శ్రీధర్‌రెడ్డి, కర్ర చెన్నారెడ్డి, పట్టణ కమిటీ అధ్యక్షుడిగా ఈదునూరి సాయికృష్ణ ఎన్నికయ్యారు. అశోక్ వరుసగా మూడోసారి ఎన్నికైన సందర్భంగా ఆయన్ను నాయకులు, కార్యకర్తలు అభినందించారు.

# పరమాత్మను స్మరిస్తూ జీవనం సాగించాలి

పర్వతగిరి : సృష్టి నిలయ లయకారకుడైన విశ్వకర్మ పరమాత్మను స్మరిస్తూ జీవనం సాగించాలని మండలంలోని చౌటపల్లికి చెందిన విశ్వ కళావిరాట్, గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత డాక్టర్ శాంతి కృష్ణ కోరారు. భారత మాజీ ప్రధాని పీవీ.నర్సింహారావు, ఉమ్మడి ఏపీ మాజీ సీఎం ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకొని తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపక చైర్మన్ పోలోజు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన పురస్కారాల ప్రదానోత్సవానికి శాంతికృష్ణ హాజరై మాట్లాడారు. పరమాత్మను ధ్యానిస్తూ జీవనం సాగిస్తే పరిపక్వత చేకూరుతుందని చెప్పారు.



మాట్లాడుతున్న డాక్టర్ శాంతికృష్ణ ఆచార్య